
GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 140 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 09 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

**బెంగళూరు,ఆగస్ట్ 8సమయజ్యోతి**

ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా

మిగతా 2లో

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,ఆగస్ట్ 8సమయజ్యోతి**


ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు.

మిగతా 2లో



## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



02 లో



## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

02 లో

## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

- బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్ట్8సమయజ్యోతి**

కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు.మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్సూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు-ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటు-ంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు-ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం.

## మాటల్లేవు.. మాట్లాడుకోవడాలు లేవు

- భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు



**వాషింగ్టన్, ఆగస్ట్8సమయజ్యోతి**

భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది.

02 లో



## భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

- అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు

**హైదరాబాద్,ఆగస్ట్8సమయజ్యోతి**

హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

02 లో



మొదటిపేజీ తరువాయి

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ ఫుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

మొదటిపేజీ తరువాయి

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్ 8సమయజ్యోతి

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.

కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

# భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవెల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో ముసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళుతుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

మొదటిపేజీ తరువాయి

# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్8సమయజ్యోతి

ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ. 12 వేల సబ్సిడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు- పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు- తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటు-వంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు- ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ- డిపాజిట్ ను కవర్ చేస్తుంది.ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది.

# షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8సమయజ్యోతి

ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ- అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

మొదటిపేజీ తరువాయి

# ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

న్యూఢిల్లీ,ఆగస్ట్8సమయజ్యోతి

ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమైన కేంద్రం ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే, ఈ బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు- సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభ లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ-కి పంపించారు. ఈ కమిటీ- దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. మొత్తం 4500 పేజీలతో కూడిన ఈ నివేదికలో ముసాయిదా బిల్లుకు 285 ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం.. దానికి అనుగుణంగా కొత్త బిల్లును రూపొందించేందుకు సిద్ధమైంది. ఈ అప్‌డేటెడ్ బిల్లును ఆగస్టు 11న లోక్‌సభ ముందుకు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించినట్లు- సమాచారం. నూతన ఆదాయపు పన్ను బిల్లుకు సెలెక్ట్ కమిటీ- కొన్ని ప్రధాన సూచనలు చేసింది. ముఖ్యంగా ఇంటిపై ఆదాయం పొందుతున్న వారికి ఉపశమనం కలిగేలా కొన్ని ప్రతిపాదనలు సూచించినట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం గృహ రుణ వడ్డీతో పన్ను మినహాయింపు ప్రయోజనాలు కేవలం సొంతింట్లో ఉంటున్న వారికి మాత్రమే వర్తిస్తున్నాయి. అలా కాకుండా సొంతింటిని అద్దెకు ఇచ్చిన సందర్భాల్లోనూ వడ్డీతో పన్ను మినహాయింపు కల్పించాలని కమిటీ- సూచించినట్లు- సమాచారం. ఇక, టీడీఎస్, టీసీఎస్ రీఫండ్లను కూడా సరళతరం చేయాలని కమిటీ- ప్రతిపాదనలు చేసింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

హనుమకొండ,ఆగస్ట్ 8సమయజ్యోతి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 08.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఈఎంఆర్ఎస్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

## : డిఎం అండ్ హెచ్ఓ రజిత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పీహెచ్సీ డా. సారియా అంజుమ్, ఆర్బీఎస్ కే వైద్య సిబ్బంది, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాలలోని ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్షియల్ (ఈఎంఆర్ఎస్)లో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించిన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, అనుమానితులకు రక్త పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థులకు జలుబు, దగ్గు సమస్యలు ఉన్నాయని పీ హెచ్ సీ డాక్టర్ నిర్ధారించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని వేడివేడి ఆహారాన్ని తినాలని సూచించారు. విద్యాలయం ఆవరణలో మురికి నీటి నిలువలు లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సిబ్బందికి సూచించారు. పాఠశాలలో కలుషిత హారంతో కూడిన జ్వరాలు లేవని డాక్టర్ స్పష్టం చేశారు.



# జిల్లాలోని విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచిన అధికారులు

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 08.

బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో, అధికారులు బ్యాంకు ఖాతాలు తెరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 350 బ్యాంకు ఖాతాలు తెరిచి, విద్యార్థినులకు అందివ్వడం జరిగింది. ఇదివరకే సారంగాపూర్ మండలంలో ఎస్బిఐ, టిజిబి బ్యాంకుల సహకారంతో 500 ఖాతాలు తెరిపించినట్లు చెప్పారు.




# ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణతకు పటిష్ట చర్యలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు. శుక్రవారం ఆయన, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణత లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మన దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, మొక్కలు డ్రిప్ అంతర్ పంటల పై 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దాదాపు ఎకరానికి 52,000 వరకు సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1135 ఎకరాల గల 322 రైతులు ఆయిల్ పంప్ అంట సాగుకు ఆసక్తి చూపించారని, 99 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్ల పల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నులు లు వరకు రావచ్చని, ఇప్పటి వరకు 14 టన్నులు హార్వెస్టింగ్ చేశారని, టన్ను 18 వేల రూపాయల ధర లభించిందని, పంట దిగుబడి వస్తున్న రైతుల అనుభవాలను కొత్త రైతులకు తెలియజేయాలని తెలిపారు. లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9398684240 కు తెలియజేయాలని అన్నారు. పంట లాభం పై అధిక ప్రచారం కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాల 2వ విడత సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్ల అందజేత

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :



ఆరోగ్య పాఠశాల రెండవ విడత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలు సృజనాత్మకత, అవగాహన, ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ "స్టూడెంట్ చాంపియన్" లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు మార్గ దర్శకంగా మారతారని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అన్ని మండలాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయకర్తలు ఈ కార్యక్రమ విజయవంతం కావడానికి కృషి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఆరోగ్య పాఠశాల ఆరు సూత్రాలు (హెల్త్ ప్రమోటింగ్ స్కూల్ - 6 కీ ప్రిన్సిపుల్స్) విధిగా విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా స్కూల్స్ ఈ 6 సూత్రాలను అమలు చేయాలన్నారు. 1. ఆహార భద్రత, పోషకాహారం విద్యార్థులకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందించటం. హెల్తీ టిఫిన్, జంక్ ఫుడ్ నివారణపై అవగాహన కల్పించటం., 2. హైజీన్, వ రిశు భ్రతవ్యక్తిగత, పాఠశాల పరిశుభ్రత పాటించడం, చేతులు కడుక్కోవడం, శుభ్రమైన వాతావరణం కల్పించడం మొదలైనవి., 3. ఫిజికల్ ఆక్టివిటీ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి విద్యార్థులలో రోజువారీ వ్యాయామం, క్రీడలు, యోగా వంటి శారీరక చురుకుదనాన్ని ప్రోత్సహించడం., 4. నలుగురితో మంచి సంబంధాలు - మానసిక ఆరోగ్యం, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడడం, వారిలో నమ్మకం, నైతిక విలువలు, మానసిక మద్దతును పెంపొందించడం., 5. ఆరోగ్య సేవలు, తక్షణ వైద్యసేవలు, అవసరమైన ఆరోగ్య తనిఖీలు (హెల్త్ చెక్ - అప్స్), ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం., 6. పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య విద్య పర్యావరణ శుభ్రత పై అవగాహన కల్పించడం, వృక్షారోపణ, ప్లాస్టిక్ వినియోగం నివారణ వంటి అంశాలపై విద్యార్థులలో చైతన్యం తీసుకురావడం. ఈ 6 సూత్రాలు ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం ఏర్పాటు

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లాలో అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎఎంసి చైర్మన్ స్వరూపారెడ్డి, డిఏఒ అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో ఎప్పుడైనా.. ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్ లో అందుబాటులో పెడతామని తెలిపారు. డిఏఓ అఫ్జల్ బేగం మాట్లాడారు. జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సివస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టరు ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదనీ గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహరించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికి సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదనీ రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికారం ముఖ్యమని చాటి చెప్పాలి.

# సోదరి,సోదరుల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## "(ఆగష్టు 9 న రాఖీ పౌర్ణమి సందర్భంగా..




రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్ల లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని ,తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లితన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.అది చాలా ఉత్సాహంతో జరుపుకుంటూరు.రాఖీ పౌర్ణమి చెప్పే సందేశం మీకు నేను రక్ష,మీరు నాకు రక్ష ,ఇరువురం దేశానికి రక్ష అంటూ రాఖీ సందేశం తెలుపుతుంది.ఆగష్టు19 వ తేదీన రాఖీ పౌర్ణమి జరుపుకుంటున్నాము.

### "రక్షాబంధన్ చరిత్ర

పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు "రాఖీ పండుగగా" ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శనచక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. (ప్రాచీన గాథ " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం- ఓ రక్షాబంధమా! మహాబల వంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను. )చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్తాన్ )కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహసంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవు తాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్‌ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు.రాఖీ పౌర్ణమి గూర్చి రక రకాల కథనాలు వున్నాయి.భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి.అందులో అన్నా చెల్లెలు,తమ్ముడు అక్క ల అనుబంధం ఎనలేనిది.పెళ్లి చేసుకుని దూర ప్రాంతాలలో వున్న అక్కలు,చెల్లెల్లకు రాఖీ పౌర్ణమి రోజున తమ సొధరులను గుర్తు చేసుకుంటారు.దగ్గరగా వుండే అక్కలు,చెల్లెలు సోదరుని ఇంటికి వెళ్లి స్వయంగా రాఖీ కట్టి తమ ప్రేమను చాటుతారు.అలాగే తీపి పదార్థాలు నోటిలో పెట్టి నోరు తీపి చేస్తారు.ప్రతిగా సోదరులు వారికి బహుమతులు కాని నూతన దుస్తులు కాని,నగదు ను అందచేసి తమ దాతృత్వంని తెలుపుతారు.నేడు మర్కెట్స్ లో ఆకర్షనీయ మయిన రాఖీలు అందుబాటులో వున్నాయి.అయిదు రూపాయల నుండి వేయి రూపాయల రాఖీలు అమ్మకానికి కూడా పెట్టారు. ధనవంతుల కోసం వెండి,బంగారం రాఖీ లు కూడా ఆర్డర్ ఇస్తే తయారు చేసే నగల దుకాణాలు వున్నాయి..దూరపు ప్రదేశం లో వున్న వారికి కొరియర్,స్పీడ్ పోస్ట్ ద్వారా రాఖీ లు పంపుతారు.జైల్లో వున్న ఖైదీలకు కుడా రాఖీ లు కట్టి స్వీట్స్ పంచుతారు.దేశ సరిహద్దుల్లో కాపలా వుండే మన సైనికులకు సొధరిమనులు రాఖీలు కట్టి తమ అనురాగం,ఆప్యాయత తెలుపుతారు .ఈ రాఖీ పౌర్ణమినీ. సంతోకరమైన వాతావరణం లో జరుపుకుంధాం.పచ్చని చెట్లకి.కూడా రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణ కి కృషి చేద్దాం.

**"కామిడి సతీష్ రెడ్డీ టీచర్**
**ములుగు పల్లి ఉన్నత పాఠశాల,జయశంకర్ భూపాలపల్లి జిల్లా.". "ఆగష్టు 9న రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్ ) సంధర్భంగా.."9848445134**

# అలీబాబా 40 దొంగలు

- కెసిఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది
- అప్పులు చేసి దోచుకోవడంలో అందచేసిన చేయి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమీషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే -టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :** ఈ నెల 11న జరుపుకొనే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వైద్య ఆరోగ్య,ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11న ఆల్బెండోజల్ మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు తప్పకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం,రక్తహీనత,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని,వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు.అన్ని పాఠశాలలు, హాస్టల్స్,అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం,పాఠశాల,కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త,ఆశా కార్యకర్త,ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని,రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు.జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు.రెసిడెన్షియల్ విద్యా సంస్థల రీజనల్ కో ఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు.ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశం లో జిల్లా



వైద్య శాఖాధికారి రవీందర్ రాథోడ్,మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని,ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు వేయాలనీ,ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర,రెండు సంవత్సరాలు ఆ పై 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు. ప్రోగ్రాం అధికారులు,ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయని,ఏదైనా కారణంతో 11వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో అదనపు డిఎంహెచ్ఓ,సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలకేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం డైరెక్టర్ ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థిని, విద్యార్థులకు రాఖీలను కట్టి, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ భాష్యం పాఠశాలలో రాఖీ వేడుకలు



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలోని శ్రీ భాష్యం పాఠశాలలో శుక్రవారం కరస్పాండెంట్ భూస రత్నాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు రాఖీ పండుగ నిర్వహించారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ నూతన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం తీర్మానం.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది

ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులు, సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని మార్కెట్ చైర్మన్ ఎం.డి రహిమతుల్లా అన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో చైర్మన్ ఎం. డి. రహమతుల్లా వైస్ చైర్మన్ నర్వ కృష్ణారెడ్డి మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాసు ఆధ్వర్యంలో మొదటి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఒకరినొకరు పరిచయ కార్యక్రమం అనంతరం మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులను తదుపరి కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మార్కెట్ యార్డు నూతన భవన నిర్మాణం మార్కెట్ యార్డు ముందు షాపింగ్ కాంప్లెక్స్ మార్చేంట్ నూతన భవనం నిర్మాణం, వే బ్రిడ్జ మరమ్మత్తులు తదితర విషయాలను కులంకుశంగా చర్చించి తీర్మానం చేసారు. ఈ సమావేశం లో చైర్మన్ ఎం.డి రహమతుల్లా, వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి,



సభ్యులు ఎన్. వెంకటయ్య, ఎం నరేష్, టీ. మణెమ్మ, ఎన్. సత్తెన్న, ఎస్. శ్యామ్ కుమార్, టి. రవికాంత్, డి.మోహన్, ఎం. కమలాకర్ గౌడ్, ఎం. అరవింద్ రెడ్డి, పి విష్ణు, టి.రాజు లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటా. తెలంగాణ రాష్ట్ర పశు వర్ధక పాడి పరిశ్రమ యువజన మత్స్యశాఖ క్రీడలు శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ఎప్పటికీ రుణపడి ఉంటానని నూతన చైర్మన్ రహమతుల్లా పేర్కొన్నారు. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ అభివృద్దె లక్ష్యంగా రైతుల శ్రేయసే దెయ్యం గా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు ఈ పదవిని కల్పించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు బజార్ లను వినియోగించుకోవాలి

## కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి- నగరంలోని రైతు బజార్ లను సందర్శించిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 08 :

రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, వినియోగదారులకు నేరుగా తక్కువ ధరలకే కూరగాయలు, పండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లను వర్తకులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రైతు బజార్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వీటితో పాటు హమాల్వాడిలోని వీధి వ్యాపారుల వర్తక సముదాయం, పాత గంజులో కొనసాగుతున్న మార్కెట్ లను, ఖలీల్ వాడిలో నిర్మితం అవుతున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాన్ని పరిశీలించారు. చాలా చోట్ల రైతు బజార్లను కూరగాయల విక్రేతలు వినియోగించడం లేదని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను ఆరా తీశారు. వినియోగదారులు రైతు బజార్ల లోపలికి రావడం లేదని, రోడ్లకు ఆనుకుని ఇరువైపుల గల దుకాణాల నుండే కూరగాయలు కొంటున్నారని, దీనివల్ల తాము కూడా రోడ్ల పక్కన అమ్మకాలు జరపాల్సి వస్తోందని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే, రోడ్ల పక్కన విక్రయాలు జరపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లను వినియోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కూరగాయలు, పండ్ల విక్రేతలు అందరూ రోడ్ల పక్కన కాకుండా రైతు బజార్ లలో అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు అమ్మకాలు, నాణ్యత, శుభ్రత వంటివి పాటిస్తూ, అందరూ రైతు బజార్లలోనే విక్రయాలు జరిపితే, వినియోగదారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ వసతులు తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి, సూచనలు చేశారు.మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా వినియోగ దారులకు తాజా కూరగాయలు అందేందుకు రైతు బజార్లు వేదికగా నిలవాలని సూచించారు. రైతు బజార్ల అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్



శాఖల అధికారులను ఆదేశించారు. పాత గంజు ప్రాంతంలో ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు డీ-మార్కింగ్ చేయాలని సూచించారు. అన్ని రైతు బజార్లు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసు కోవాలని అన్నారు. కాగా, అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు నగరం లోని నాందేవ్ వాడ, గౌతంనగర్ లలో కొనసాగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులు మందకొడిగా సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకు ముందు నాగారం 300 క్వార్టర్స్ లోని బస్తీ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎం పి నగేష్ ను కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 08 బజార్ హత్నూర్

డిల్లీ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించాలని ధర్నా లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అనంతరం డిల్లీ లో ఉన్న ఎం పీ గోడం నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానం చేయడం జరిగింది అని మల్లెపూల నర్సయ్య తెలిపారు



# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి రాఖీ కట్టిన మహిళా విజయ

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 08 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామానికి చెందిన చింతల విజయ శుక్ర వారం నాడు నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసంలో రాఖీ పండుగ సందర్భంగా ముందస్తుగా రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సైతం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు చింతల బోజన్న ఉన్నారు



# పశువులకు గాలి కుంటు టీకాలు వేసిన పశు వైద్యాధికారి పర్వేజ్ అహ్మద్

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 08 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో పశువులకు రోగాలు వస్తే పశు వైద్యాధికారి అందుబాటు లో ఉండడం లేదు అని వనమహోత్సవం మొక్కులు నాటడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రామస్తులు పిర్యాదు చేయడం తో నేడు పశువులకు గాలి కుంటు టీకాలు వేసే కార్య క్రమం డా పర్వేజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవులకు గేదెలకు గోర్లు మేకలకు టీకాలు వేసి అవసరమైన మందులు పంపిణీ చేసినారు వర్షాలకు జలుబు డెక్కల వాపు వచ్చే అవకాశం ఉంది జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సభ్యులు పాల్గొన్నారు



# ఘనంగా పండుగ సాయన్న జయంతి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలోని మాన పాలమూరు ముద్దు బిడ్డ పండుగా సాయన్న జయంతిని శుక్రవారం ఘన నిర్వహించారు.అనంతరం గ్రామ ముదిరాజ్ లు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిద్ధం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్, ఆనంద్,తిప్పయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తాగిన మైకంలో బారు ఉద్యోగిపై దాడి,ఇద్దరు నిందితులపై కేసు.

## - వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌చౌక్‌లో ఉన్న శివ బార్‌లో జూలై 11న రాత్రి జరిగిన ఘటనలో నిందితులైన ఏ1)జాధవ్ శ్రీనివాస్ తండ్రి జాధవ్ జైవంత్‌రావు,వయసు: 34 సం.లు., ఇచ్చోడ,ఆదిలాబాద్.,ఏ2) రాథోడ్ సాయినాథ్ తండ్రి శేషారావు,వయసు: 27 సం.,న్యూ హౌసింగ్ బోర్డ్,ఆదిలాబాద్. అను ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని శుక్రవారం 1టౌన్ సిఐ బి సునీల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.సీఐ కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ నిందితులు బార్‌లో మద్యం సేవించి,బిల్లు రూ.1,850/- చెల్లించాల్సిన చోట కేవలం రూ.1,500/- మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తం ఇవ్వకుండా అదనపు మద్యం ఇవ్వమని డిమాండ్ చేశారని,సిబ్బంది మిగిలిన రూ.350/- చెల్లించమని అడగగా,నిందితులు బార్ కౌంటర్ వద్ద వాగ్వాదానికి దిగారన్నారు.ఈ సమయంలో ఏ1 కోపంతో కౌంటర్‌పై ఉన్న గాజు గ్లాస్ తీసుకొని ఉద్యోగి ముఖంపై విసిరి గాయపరిచాడని,గాజు దెబ్బ తగిలి బాధితుడు రక్తస్రావంతో గాయపడ్డాడన్నారు.అనంతరం నిందితులు కౌంటర్ వెనుక ఉన్న గాజు వస్తువులు ధ్వంసం చేసి సుమారు రూ.3,500/- నష్టం కలిగించారని చెప్పారు.ఘటనా స్థలంలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు ఆపడానికి ప్రయత్నించినా, ఏ1 మరియు ఏ2 ద ా ష ణ ల ం , బ ె ద ి ర ి ం ప ు ల ు కొనసాగించారని,సమాచారం అందుకున్న వెంటనే దర్యాప్తు జరిపి నిందితులపై కేసు నమోదు చేశామని చెప్పారు.నిందితులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే శుక్రవారం ప్రధాన నిందితుడు ఏ1 జాదవ్ శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.




## గిరిజన గ్రామాల ప్రజలు కష్టాలు బయటకి వెళ్లే ప్రతి సారి ఈ వాగు దాటి వెళ్ళాలి

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 08 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని కొత్తపల్లి గ్రామస్తులు వర్ష కాలంలో ప్రతి రోజూ వాగు దాటి వెల్లి వంట సరుకులు వార సంతకు మరియు వ్యవసాయ సామాగ్రి ఇలా ప్రతిది వాగు దాటి వెళ్ళాలి తీసుకురాడం జరుగుతుంది అని కొత్తపల్లి ప్రజలు వాపోతున్నారు పాలకులు స్పందించి వంతెన నిర్మించి బీ టి రోడ్డు వేసి మా కష్టాలు తీర్చగలరు అని డిమాండ్ చేస్తున్నారు



## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల చేరిక

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ నియోజకవర్గం వెల్మల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిజెపి, టిఆర్ఎస్ కార్యకర్తలు ఉమ్మెడ మహేష్, పబ్బ మహేందర్, నున్న రజనీకాంత్, గాదరి నవీన్, సాయిల్, సాయిలు, మోహన్, సుమారు 60 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, వెల్మల్ నాయకులు గోపి, మచ్చర్ల సిద్ధ గంగారం, గాదరి శ్రీధర్, బిఆర్ గంగాధర్, గోదురు అరుణ్, గోదురు గంగాధర్, గోధుల రాజేందర్, చింతకుంట సురేష్, మెకానిక్ మల్లేష్ నాయకులు పాల్గొన్నారు.




## సబ్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పాత్రికేయులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ పట్టణం ఆర్డీఓ కార్యాలయంలో నూతన సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా ను గురువారం పలువురు జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల శ్రద్ధ చూపి పరిష్కరిస్తానన్నారు. జర్నలిస్టులు అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు జఫర్అలీ, యం.ఏ.రహీమ్, హామిద్ అలీ, సైఫ్ అలీ, మహంగాయి, ముహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.



## నేడు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఈనెల9న బాల్కొండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లుగా శుక్రవారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తౌటు అరవింద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్భార్.- కంది శ్రీనివాసరెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్భార్ నిర్వహిస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్ లో నిర్వహించిన ప్రజా దర్భార్ కు నియోజకవర్గంలోని నలుమూలలనుండి ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వచ్చిన వారందరితో ప్రజాసేవాభవన్ కిక్కిరిసిపోయింది.ప్రజలు తమ సమస్యలను కంది శ్రీనివాస రెడ్డి కి వివరించి వినతి పత్రాలు అందించారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించారు.పలు సమస్యలపై ప్రజలిచ్చిన దరఖాస్తులను మంత్రులు ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.ప్రతీ వారం నిర్వహించే ప్రజాదర్భార్ లో ప్రజలు తమ సమస్యలు తెలియపరిచి సద్వినియోగపర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిమ్మసంతోష్,నాగర్కార్ శంకర్,గుడిపెల్లి నగేష్,తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సందా నర్సింగ్,రాజు,రషీద్ ఉల్లాక్,అల్చేట్టి నాగన్న,లత,భావన సింగ్,సోనియా మంథని,జుబేదా,షబానా,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవాభవన్ లో కాంగ్రెస్ పార్టీ చేరికల సందడి

### కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక మంచి సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న ప్రజోపయోగ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.శుక్రవారం పట్టణంలోని ప్రజా సేవాభవన్ లో శుక్రవారం జరిగిన చేరికల కార్యక్రమంలో కంది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకురాలు జుబేదా ఆధ్వర్యంలో కేఆర్కే కాలనీ నుండి,కాప్రి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాప్రి నుండి,కూర మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కూర గ్రామం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తరలి వచ్చారు.వారందరికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గతంలోకంటే కూడా చాలా బలోపేతంగా తయారవుతుందన్నారు.ప్రభుత్వం పేదలకు మేలు చేసే పథకాలు అమలు చేస్తున్నందున ప్రజల్లో పార్టీ పట్ల,ప్రభుత్వం పట్ల మంచి విశ్వాసం పెరిగిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఐదు వందలకే గ్యాస్ సిలిండర్,2వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరన్నారు. అంతే కాకుండా ఉచిత సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,యువతకు ఉద్యోగాలు,రుణమాఫీ,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు ప్రజలకు మంచి వరాలన్నారు.ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఢిల్లీలో ప్రభుత్వ పెద్దలు పోరాటం చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ ఉన్నప్పుడు,బీజేపీలు అధికారంలో ఉండి ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు.పేదలకు ఉచిత బియ్యం అందించే రేషన్ కార్డుల కోసం గరీబోళ్లు పదేళ్లుగా ఆశగా ఎదురుచూసారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు పత్రాలు పంపిణీచేస్తూ వారి ఆశలను నిజం చేసిందన్నారు.పేదల గురించి ఆలోచించేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు.అందుకే పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు.రానున్న పరిషత్,పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా శ్రమిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,గుడిపల్లి నగేష్,బండారి సతీష్,సంద నర్సింగ్,రాజు,ముహమ్మద్ రఫీక్,దొగ్గలి రాజేశ్వర్,బండి దేవిదాస్ చారి,తుమ్రమ చాంద్ షావ్,రాం రెడ్డి,లత,భావన సింగ్,సోనియా మంథని,జుబేదా,షబానా,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై దురుసుగా మాట్లాడిన సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి

### అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలి రైతు నాగరాజు గౌడ్ ఖానాపూర్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

రైతులు ఎరువుల కోసం 20రోజులుగా పడిగాపులు కాసిన ఎరువులు దొరకక పోవడడంతో మాకు ఎరువులు ఇవ్వాలని కృష్ణ-మాగనూర్ మండలాల సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డిని కృష్ణ మండల రైతులకు ఎరువులు ఇవ్వమని అడుగగా నేను మీకు ఎరువులు ఇవ్వను ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి ఏ అధికారికైనా చెప్పుకోండి అంటూ మాపై దురుసుగా మాట్లాడుతూ, మాపై చేయి చేసుకున్న సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మరియి క్లర్ ఆంజనేయులు పై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు అడవి ఖానాపూర్ నాగరాజ్ గౌడ కోరారు.



## నిరుపేదలకు వరప్రదాయని ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారుజిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన టి స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్వప్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# భారత్ వ్యూహాత్మక అడుగులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

## తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

మాస్కో,ఆగస్ట్8(సమయజ్యోతి):

గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ-కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సమయజ్యోతి):

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# ఆవరిస్తున్న క్యుములో నింబస్

## భారీ వర్షాలు

## పడతాయని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల,ఆగస్ట్8(సమయజ్యోతి):

శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాధుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం



విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# వరుస సెలవులతో గ్రామాలకు జనాలు

## ఆర్టీసీ బస్టాండ్లలో

## పడిగాపులు

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు- చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# జడ్పీటీసి ఓటమి భయంలో వైకాపా

## అందుకే అరాచక కార్యక్రమాలకు తెర

## మండిపడ్డ మంత్రి సవిత

కడప,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని మంత్రి సవిత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఇలాంటి పనులు చేసిందని అన్నారు. ఆనాడు ఎంత దారుణంగా రాక్షస పాలన చేశారో ప్రజలకు తెలుసన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీకి పులివెందుల జెడ్పీటీసీ ఓడిపోతామని భయం పట్టుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలు చించడం వైసీపీ నాయకుల అవివేకానికి నిదర్శనమని మంత్రి సవిత విమర్శించారు. పోలీసులను అసభ్యకరంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకులు పులివెందుల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై జగన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందులలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. వివేకానంద రెడ్డి జయంతికి కుటు-ంబ సభ్యులు రావాలన్న భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తామే గెలుస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

## - బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్

## - తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగు తున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తట పటాయిస్తు న్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

## ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్ట పోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

## ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

# తిరుపతిలో ఆటో డ్రైవర్ దాష్టీకం

## భక్తుడిపై దాడి చేసిన వీడియో వైరల్

తిరుమల,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

తిరుపతి రైల్వే స్టేషన్‌లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళు తుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ చెప్పిన రేటుకు భక్తుడు నిరాకరించడంతో అతడిపై తీవ్రంగా దాడి చేసి ఆటో డ్రైవర్లు గాయపరిచారు. తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గర ఆటోవాలాల దందా రోజురోజుకు పెరిగిపోతుండటం గమనార్హం. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్ల దగ్గర నుంచి శ్రీవారి మెట్టు- వరకు తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు- చేసింది. అయితే సమాచార లోపం కారణంగా భక్తుల్లో గందరగోళం నెలకొంది. ఉచిత బస్సుల -టైమింగ్ భక్తులకు తెలియకపోవడంతో శ్రీవారి మెట్టు- వరకు భక్తులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ఆటోవాలాలు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

# మహిళలకు సిఎం రేవంత్ రాఖీ శుభాకాంక్షలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు- మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీ-న్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్టాభ్రివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజా పాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# మెదక్ ఎంపి రఘునందన్‌కు బెదరింపులు

## సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్

హైదరాబాద్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

# భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

## అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం-పొంగిప్రవహిస్తున్న మూసీ నది

## ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాలనేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో ముసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# మెడిసిటీ కళాశాలలో గంజాయి కేసు

## విద్యార్థులు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తింపు

మేడ్చల్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

వైద్య విద్యార్థులు కూడా గంజాయి మత్తులో పడ్డారు. ఏకంగా సీనియర్లు అమ్మడం, జూనియర్లు దానికి అలవాటు పడడం జరిగింది. మేడ్చల్ మెడిసిటీ- మెడికల్ కళాశాలలో గంజాయి కేసులో కొత్తకోణం బయటపడింది. మూడేళ్లుగా కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థులు కూడా గంజాయిని విక్రయిస్తున్నట్లు- విచారణలో తేలిందని హైదరాబాద్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌పై ఈగల్ పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్‌లో మెడిసిటీ- వైద్య విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు- గురువారం పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ టెస్టులో గంజాయి పాజిటివ్ వచ్చిన పలువురు విద్యార్థుల్ని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏఎన్‌బీ అధికారులకు మరిన్ని విషయాలు తెలిశాయి. సీనియర్ విద్యార్థులే జూనియర్లకు గంజాయి అలవాటు- చేశారని, వారే వాటిని విక్రయించినట్లు- గుర్తించారు. వైద్య విద్యార్థులకు గంజాయి విక్రయించిన డ్రగ్ పెడ్లర్ బొల్లారానికి చెందిన హరాఫత్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు- తెలిపారు. నిందితుడు అలీఖాన్ బీదర్‌కు చెందిన జరీనా బాను నుంచి గంజాయిని కొనుగోలు చేసి.. వైద్య విద్యార్థులకు అమ్ముతున్నట్లు- పోలీసులు చెప్పారు.

# 10న బిజెపిలో చేరుతున్నా: గువ్వల

హైదరాబాద్,ఆగస్ట్8(సమయజ్యోతి):

భాజపా సిద్ధాంతం, లక్ష్యం నచ్చే ఆ పార్టీలో చేరనున్నట్లు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిన ఆయన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో భేటీ- అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 10న భాజపా రాష్ట్ర చీఫ్ రామచందర్‌రావు సమక్షంలో తాను ఒక్కడినే ఆ పార్టీలో చేరుతానని చెప్పారు. అచ్చంపేటలో ఎవరు ఎన్ని సభలు, సమావేశాలు పెట్టుకున్న తనని ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు. బీజేపీలో గువ్వల చేరికను రాంచందర్ రావు అధికారికంగా ప్రకటించారు. గువ్వల ఈనెల 10వ తేదీన కమలం పార్టీలో చేరనున్నారు. ఆయనతోపాటు- మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీలో చేరే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను గువ్వల బాలరాజు వీడిన తర్వాత ఆ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపుతానంటూ వేలాది ఫోన్లు వచ్చాయని, ఇంత జరిగినా బీఆర్ఎస్‌లో ఎవ్వరూ తనను పట్టించుకోలేదని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్ కేసులో వంద కోట్లకు అమ్ముడు పోయానంటూ తనపై అబాండాలు మోపారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారమే తనకు ఇచ్చిన రోల్‌ను ఫాంహౌస్‌లో పోషించానని, ఆ విషయం పార్టీ పెద్దలకూ తెలుసని వెల్లడించారు.

# కూనంనేని ఎన్నికపై పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సమయజ్యోతి):

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. గతంలోనే కూనంనేని ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. కాగా.. అడ్మిషన్ స్థాయిలోనే ఈ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# తల్లీకూతరు దారుణహత్య

## జనగామ జిల్లాలో ఢటన

జనగామ,ఆగస్ట్8(సమయజ్యోతి):

జనగామ జిల్లా, జఫర్‌గడ్ మండలం, తమ్మడపల్లిలో తల్లీకూతురు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. అందరితోను కలివిడిగా ఉండే వారు హఠాత్తుగా హత్యకు గురికావడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన గాలి రాణమ్మ (60), ఆమె తల్లి తుమ్మ అన్నమ్మ (90) ఇద్దరు గుర్తు తెలియని దుండగుల చేతిలో గురువారం రాత్రి హత్యకు గురయ్యారు. ఇంట్లో నిద్రిస్తున్న వారిద్దరిని నిద్రలేపిన దుండగులు హత్య చేసి, అక్కడి నుండి పారిపోయారు. శుక్రవారం ఉదయం ఈ హత్యోదంతం వెలుగు చూసింది. తమ్మడపల్లి (ఐ)కి చెందిన గాలి జార్జిరెడ్డి మొదటి భార్య సుందరి. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుందరి అనారోగ్యంతో మృతి చెందిన అనంతరం జార్జిరెడ్డి దేవరుప్పుల మండలం, నీర్మాలకు చెందిన తన భార్య స్వంత సోదరి రాణమ్మను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కూతురు ఉంది. జార్జిరెడ్డి 25 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఒంటరిగా ఉంటున్న రాణమ్మ తన తండ్రి మృతి చెందడంతో తల్లి అన్నమ్మను తమ్మడపల్లి (ఐ)కి తీసుకువచ్చి పోషించుకుంటోంది. గత ఏడేళ్లుగా ఇద్దరూ కలిసి ఉంటు-న్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న తల్లీకూతురు గుర్తు తెలియని దుండగుల చేతిలో హత్యకు గురికావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట్ ఎసిపి అంబటి నర్సయ్య, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ బి రామ్ చరణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

# సృష్టి కేసులో ఇద్దరు కెజిహెచ్ డాక్టర్లు

## తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సమయజ్యోతి):

'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ- ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు- సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశు వులను సేకరించినట్లు- తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు- వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు.

# అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## జల్సాలకు అలవాటుపడి గంజాయి అమ్మకాలు

**నల్లగొండ,ఆగస్ట్8(సమయజ్యోతి):**

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా గుట్టు-ను నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ పోలీసులు. రట్టు- చేశారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న పది మంది నిందితులను అరెస్టు చేసినట్లు- మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా మిర్యాలగూడ ప్రాంతంలో రెండుచోట్ల గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య సిబ్బందితో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమాన్ నాయక్, సింగార కాటం రాజులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5 కెజిల 200 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సోమనర్సయ్య ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా, కారంపూడికి చెందిన మద్దూరు చంటిని పట్లుకున్నట్లు- తెలిపారు. వీరి వద్ద నుండి 2 కెజిల 200 గ్రాముల గంజాయిని పట్టు-కుని సీజ్ చేశారు. వీరు గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు-పడి, ఒక గ్రూప్‌గా ఏర్పడి, జల్సాల కోసం ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్‌గురు నుండి గంజాయి కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడకు చెందిన షేక్ రియాజ్, మహ్మద్, అర్షత్ అయూబ్, మహమ్మద్ సలీం అక్తర్, మహ్మద్ జునైద్ అతీ, షేక్ అఫ్రోజ్, కుర్ర సందీప్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ నజీరుద్దీన్, బాబా షేక్ సమీర్, మహమ్మద్ సమీర్, ఖానాపురం శరత్ అనే వ్యక్తులు పరిచయం కాగా, వీరు కూడా గంజాయిని బలిమెల నుండి తీసుకువచ్చి అమ్ముతున్నారు. వారినుండి మిర్యాలగూడకు చెందినవారు గంజాయి కొని ఇతరులకు అమ్ముతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో వీరు రెండు గ్రూపులుగా విడిపోయి బైక్, కారులో మిర్యాలగూడ పట్టణ పరిధిలో కస్టమర్లకు అందజేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రూరల్, టూటౌన్ పోలీసులు పట్టు-కున్నారు. వారి వద్దనుండి కారు, మూడు మోటార్ సైకిళ్లు, 14 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అందులో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ కేసును ఛేదించిన టూటౌన్ సిఐ సోమ నర్సయ్య, మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య, టౌటౌన్ ఎస్‌ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరిరెడ్డి, కానిస్టేబుల్ కూర బాలకృష్ణ, సిబ్బంది అక్బర్ బాషా, లక్ష్మయ్య, రాజశేఖర్, సమాది వెంకన్న, మహేష్, సైదులు, నాగరాజు, రాములు నాయక్‌ను అభినందించారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి సింధూఆదర్శ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధుఆదర్శ రెడ్డి అన్నారు పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో పలు మహిళా బిఆర్ఎస్ నాయకుల ఇళ్లకు వెళ్లి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధుఆదర్శ్ రెడ్డి మహిళలతో స్నేహపూర్వకంగా ముచ్చటించి పండుగ ఆనందాలు పంచుకున్నారుఅమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు వారి తో రాణి యాదవ్ శ్రీలత స్వరూప తదితరులు పాల్గొన్నారు



# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

## చమురు కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు

## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్ట్8(సమయజ్యోతి):**

ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్ధిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం. మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు- పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు- తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటు-వంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు. అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు- ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ- డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగ దారులను కాపాడేందుకు, క్రమబద్దీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు. ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు- తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు- వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్, ఆగస్టు 08 :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

## పూర్తి అధ్యయనం తరవాత ప్రవేశ పెట్టే యోచన

**న్యూఢిల్లీ,ఆగస్ట్8(సమయజ్యోతి):**

ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమైన కేంద్రం ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే, ఈ బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు- సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభ లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ-కి పంపించారు. ఈ కమిటీ- దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. మొత్తం 4500 పేజీలతో కూడిన ఈ నివేదికలో ముసాయిదా బిల్లుకు 285 ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం.. దానికి అనుగుణంగా కొత్త బిల్లును రూపొందించేందుకు సిద్ధమైంది. ఈ అప్‌డేటెడ్ బిల్లును ఆగస్టు 11న లోక్‌సభ ముందుకు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించినట్లు- సమాచారం. నూతన ఆదాయపు పన్ను బిల్లుకు సెలెక్ట్ కమిటీ- కొన్ని ప్రధాన సూచనలు చేసింది. ముఖ్యంగా ఇంటిపై ఆదాయం పొందుతున్న వారికి ఉపశమనం కలిగేలా కొన్ని ప్రతిపాదనలు సూచించినట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం గృహ రుణ వడ్డీతో పన్ను మినహాయింపు ప్రయోజనాలు కేవలం సొంతింట్లో ఉంటున్న వారికి మాత్రమే వర్తిస్తున్నాయి. అలా కాకుండా సొంతింటిని అద్దెకు ఇచ్చిన సందర్భాల్లోనూ వడ్డీతో పన్ను మినహాయింపు కల్పించాలని కమిటీ- సూచించినట్లు- సమాచారం. ఇక, టీడీఎస్, టీసీఎస్ రీఫండ్లను కూడా సరళతరం చేయాలని కమిటీ- ప్రతిపాదనలు చేసింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

# మార్కెట్ నూతన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం తీర్మానం.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులు, సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని మార్కెట్ చైర్మన్ ఎం.డి రహిమతుల్లా అన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో చైర్మన్ ఎం. డి. రహమతుల్లా వైస్ చైర్మన్ నర్వ కృష్ణారెడ్డి మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాసు ఆధ్వర్యంలో మొదటి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఒకరినొకరు పరిచయ కార్యక్రమం అనంతరం మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులను తదుపరి కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మార్కెట్ యార్డు నూతన భవన నిర్మాణం మార్కెట్ యార్డు ముందు షాపింగ్ కాంప్లెక్స్ మార్చేంట్ నూతన భవనం నిర్మాణం, వే బ్రిడ్జి మరమ్మత్తులు తదితర విషయాలను కులంకుశంగా చర్చించి తీర్మానం చేసారు. ఈ సమావేశం లో చైర్మన్ ఎం.డి రహమతుల్లా, వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి, సభ్యులు ఎన్. వెంకటయ్య, ఎం నరేష్, టీ. మణెమ్మ, ఎన్. సత్తెన్న, ఎస్. శ్యామ్ కుమార్, టి. రవికాంత్, డి.మోహన్, ఎం. కమలాకర్ గౌడ్, ఎం. అరవింద్ రెడ్డి, పి విష్ణు, టి.రాజు లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటా. తెలంగాణ రాష్ట్ర పశువర్ధక పాడి పరిశ్రమ యువజన మత్స్యశాఖ క్రీడలు శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ఎప్పటికీ రుణపడి ఉంటానని నూతన చైర్మన్ రహమతుల్లా పేర్కొన్నారు. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ అభివృద్దె లక్ష్యంగా రైతుల శ్రేయసే దెయ్యం గా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు ఈ పదవిని కల్పించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 08 :**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం,ఆగస్ట్8(సమయజ్యోతి):**

సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# సేంద్రియ ఎరువులపై అనాసక్త

## రసాయన వాడకాలతో భూసారానికి ముప్పు

**వరంగల్,ఆగస్ట్8(సమయజ్యోతి):**

సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశిరచిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుంది. పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల పర్యవేక్షణతోపాటు నిర్లక్ష్యంలో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం రైతుల ఇళ్లలో నాడేప్ కంపోస్టు గుంతల కింద గుర్రపు నాడల గుంతల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించినా ఎక్కడా పూర్తి కాకపోవడంతో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. గుంతలను సద్వినియోగం చేసుకుంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుంది. సేంద్రీయ ఎరువు తయారీ చేయుటకు రైతుల భూమిలోని చెత్తను, ఇళ్ల పరిసరాల్లోని చెత్తను కంపోస్టు గుంతలో ఒకసారి మూడు వరసలో చెత్తను వేసి చేసుకునేలా సూచనలు చేస్తున్నారు. గుంత నింపిన తరువాత దానిపై గోనె సంచులు వేసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీళ్లు చల్లుతూ ఉండాలి. ఇలా మూడు, నాలుగు నెలల్లో సేంద్రీయ ఎరువు తయారవుతుంది. ఇలా ఎరువు తయారీ చేసుకోవడంతో రసాయనిక ఎరువులను తగ్గించడమే కాకుండా భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కంపోస్టు గుంతల నిర్మాణాలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. అయినప్పటికీ రైతులు ముందుకు రావడంలేదు. మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## పాడేరులో పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు


## హాజరువుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు

**అమరావతి,ఆగస్ట్ 8(సమయజ్యోతి):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటు-లోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటు-లోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ- పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్



వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ఎ÷-లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు- చేయటంతో పాటు- ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటు-ంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు- చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు- ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**విజయనగరం,ఆగస్ట్8(సమయజ్యోతి):**

వర్షాకాలం నేపథ్యంలో అపరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సూచించారు. వర్షాకాలంలో తరచూ జలుబు, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, డెంగ్యూ, ఎలర్జీ, చికెన్‌గున్యా, ఆయాసం, శ్వాసకోశ వ్యాధులతో పాటు విరేచనాలు కూడా అవుతాయన్నారు. అలాగే ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి వాటిని గుర్తించి తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలన్నారు. మలేరియా వస్తే చలి జ్వరం వస్తూ ఉంటుంది. డెంగ్యూ సోకితే అధిక ఉష్ణోగ్రత, తలనొప్పి, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైఫాయిడ్ వస్తే జ్వరం తగ్గదు. వాంతులు అవుతాయి. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వల్ల చంకలో, గజ్జల్లో తామర వస్తుందని అన్నారు. ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే స్థానికంగా వైద్యుల సహకారం తీసుకుని మందులు వాడాలని అన్నారు. వ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటితో పాటు పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వా ఉత్పత్తి అవుతుంది. ప్రతి ఒక్కరూ చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే రోగాలకు దూరం కావచ్చన్నారు.

# 14మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతి

**అమరావతి,ఆగస్ట్ 8(సమయజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్ని-కై-నా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు- ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ- పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది.దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ- విడుదల చేసింది.

# ఎపిలో నలుగురు జడ్జిలకు పదోన్నతి

**అమరావతి,ఆగస్ట్ 8(సమయజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. పలు హైకోర్టుల్లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న 16 మందిని పూర్తికాలం న్యాయమూర్తులుగా నియమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ సహా.. ఆరు రాష్ట్రాల్లో న్యాయమూర్తులకు పదోన్నతి ఇస్తూ.. కేంద్ర న్యాయశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

# ట్రంప్ సుంకాల వడ్డంపు వేళ

## పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

## ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించట్లు ప్రకటన

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(సమయజ్యోతి):**

ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

### స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(సమయజ్యోతి):**

ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ- అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# గాయంతో ఆసియా కప్ కు రిషబ్ పంత్ దూరం

ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. రిషభ్ పంత్ ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఒకవేళ ఆ పర్యటనకు కూడా పంత్ అందుబాటులో లేకపోతే, దాని తర్వాత భారత్‌కు వచ్చే దక్షిణాఫ్రికా జట్టుతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆయన తిరిగి మైదానంలోకి వచ్చే అవకాశం ఉంది.





# చెన్నైకి గుడ్ బై చెప్పనున్న అశ్విన్!



2026 ఐపీఎల్ సీజన్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ట్రేడింగ్?పై రోజుకో ?చర్చ తెరపైకి వస్తుంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు నిర్ణయించుకున్నాడని రీసెంట్?గా వార్తలు రాగా, సీనియర్ ప్లేయర్లు రవిచంద్రన్ అశ్విన్ కూడా అదే బాటలో నడిచేందుకు డిసైట్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా అతడు కూడా తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్? ఫ్రాంచైజీకి రిక్వెస్ట్ చేశాడనని సమాచారం. రవిచంద్రన్ అశ్విన్ తనను రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్?మెంట్?కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అయితే దీనిపై అశ్విన్ నుంచి గానీ లేదా ఫ్రాంచైజీ నుంచి గానీ, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఐపీఎల్ తొలి ఎడిషన్? నుంచి ఆడుతున్న అశ్విన్, 2008 నుంచి 2015 వరకు చెన్నైతోనే ఉన్నాడు. ఆ తర్వాత దాదాపు తొమ్మిది సీజన్లలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సూపర్ జెయింట్స్ తదితర జట్లకు ఆడాడు. ఇక దాదాపు పదేళ్ల తర్వాత ఈ సీజన్?లోనే అశ్విన్ చెన్నైలో చేరాడు. అశ్విన్?ను చెన్నై 2024లో జరిగిన మెగావేలంలో రూ.9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. 2025 సీజన్?లో 9 మ్యాచ్?లు ఆడిన అశ్విన్ 7 వికెట్లే తీసి నిరాశపర్చాడు. అయితే ఇప్పుడు చెన్నై నుంచి వెళ్లిపోయి, రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాలను అనుకుంటున్నట్లు సమాచారం.అయితే అశ్విన్ వచ్చే ఏడాది ట్రేడింగ్ లేదా వేలంలోకి వెళ్లడం అనేది పూర్తిగా చెన్నై ఫ్రాంచైజీ నిర్ణయమే.

## జడేజా నిలకడైన బ్యాటర్..

### ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించాడు

### జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించిన బ్యాటర్ అని కొనియాడాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రవీంద్ర జడేజా 10 ఇన్నింగ్స్‌ల్లో 86 సగటుతో 516 పరుగులతో రాణించాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం ఉంది. మరోవైపు శుభ్‌మన్ గిల్ 754 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సిరీస్ 2-2తో సమమైంది. తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అజయ్ జడేజా.. శుభ్‌మన్ గిల్ కంటే రవీంద్ర జడేజా మెరుగ్గా, నిలకడగా రాణించాడని కొనియాడాడు. ' రవీంద్ర జడేజా గురించి ఏం చెప్పాలి? అతను ఏం చేయగలడో అది చేశాడు. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. అతను అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడని అందరూ కొనియాడుతున్నారు.జడేజా 500 ప్లస్ రన్స్ చేశాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే నిలకడగా రాణించాడు. అతను నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఔట్ అవ్వలేదు. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల్లో మాత్రమే త్వరగా ఔటయ్యాడు. రవీంద్ర జడేజా ప్రదర్శనతోనే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకుంది. లార్డ్స్ టెస్ట్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో మెరుగ్గా ఆడాడు.'అని అజయ్ జడేజా చెప్పుకొచ్చాడు.





# టెస్టు ర్యాంకింగ్స్ లో దిగజారిన గిల్ ర్యాంకు!?

**ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేడని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండ్షియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది.**


ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్-9 నుంచి 13కి పడి పోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2-2తో సమం చేసింది.ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ -10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్-5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.



## విడుదలకు సిద్ధమవుతున్న

# అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహా, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.






## మళ్లీ లైన్‌లోకి వచ్చిన అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కంద్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

## లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి

ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది. గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.




# బుల్లితెరకు స్మృతి రీ ఎంట్రీ

## ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం




కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకి సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. అయితే ఇప్పటికే ఈ విషయంపై సోషల్ మీడియాలో చర్చలు జరగడంతో, స్మృతి ఇరానీ ఈ రెమ్యునరేషన్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. నేనే బుల్లితెరలో అందరికంటే ఎక్కువ పారితోషికం పొందుతున్న నటిని. గతంలో ఈ సీరియల్ ప్రేక్షకాదరణతో పాటు- రేటింగ్ పరంగానూ టాప్ స్థాయిలో ఉండేది. అలాంటప్పుడు నటీ-నటు-లకు కావలసిన మేర పారితోషికం అందించడం సహజం. మేము కాంట్రాక్టర్లతో మాట్లాడుకోని ఒప్పందాలు చేసుకుంటాం. నేను యూనియన్ సభ్యురాలిని కాబట్టి, నాకు కూడా ఒక నంబర్ ఉంటుంది. దాని ఆధారంగా పారితోషికం తీసుకుంటాను. నేను ఇతర నటీనటులను ఓడించానని చెప్పవచ్చు. అందుకే నన్ను చూసి చాలా మంది స్ఫూర్తి పొందుతారు. ఇది కేవలం నటన మాత్రమే కాదు, ఓ బాధ్యత కూడా' అని తెలిపింది. కానీ ఎంత తీసుకుంటుందో నెంబర్ మాత్రం చెప్పలేదు.దాదాపు 25 సంవత్సరాల క్రితం 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' ధారావాహికలో తులసి పాత్ర ద్వారా స్మృతి ఇరానీ పాపులారిటీని అందుకున్నారు. 2000 జూలైలో ప్రారంభమైన ఈ సీరియల్ 2008 నవంబరు వరకూ విజయవంతంగా ప్రసారం అయింది. ఆ సమయంలో స్మృతి ఇరానీ తులసి పాత్రకు పలు అవార్డులు, విశేషాలాభాలు దక్కించుకున్నారు. ఇక ఇప్పుడు అదే సీరియల్‌కు రెండో భాగంగా 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' జియో సినిమా, స్టార్‌ప్లస్ ఛానెల్లలో ప్రసారం అవుతోంది. ఇక ఈ భారీ పారితోషికంతో స్మృతి ఇరానీ బుల్లితెరపై తన కీ రీ ఎంట్రీ-ని ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. అభిమానులు కూడా ఈ సీరియల్‌కు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సుధీర్ బాబు జటాధార

'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



## వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

### హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్

ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685